విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 31, అక్టోబరు 2024

అనంత జిల్లాను కరువు మండలాలుగా ప్రకటించాలి-జిల్లా రైతుసంఘం డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా రైతాంగాన్నితక్షణమే అధుకోవడనికి ప్రభుత్వం జిల్లాలోని అన్ని మండలాలు కరువు మండలాలను ప్రకటించి పంట నష్ట పరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున, ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్ బుధవారం పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఏడుమండలాలు మాత్రమే కరువు మండలాలుగా మాత్రమే ప్రకటించి.. మిగతా మండలాలు తీవ్రఅన్యాయం చేయడమేనన్నారు.దీనిని రైతు సంఘం తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి మిగతా24మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి తక్షణమే కరువు సహాయకచర్యలు ప్రకటీంచాలి డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్న ఋణాలు మాఫి, పత్తి, కంది, మొక్కజొన్న,తదితర పంటలు కూడా చీడ పీడలతో పంటలు కూడ పూత పిందెలు కూడ రాలిపోయి అ పంటలు కూడ పెట్టుబడి కూడ వచ్చే పరిస్థితి లేదు. ప్రజా ప్రతినిధులు తక్షణమే కరువు మండలాలు అన్ని ప్రకటించే విధంగా కృషి చేయాలన్నారు. హెచ్.ఎల్.సి. కెనాల్‌కు సంబంధించి దాదాపు 86 కిలోమీటర్ల కాలువ వెడల్పు సంబంధించి 14 సం కాలం నుంచి ఏ మాత్రం నిధులు కేటాయించడం లేదన్నారు.హంద్రీనీవా ప్రాజెక్టు కింద 3.50 లక్షల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉన్నా కూడా ప్రభుత్వాలు రైతాంగాన్ని మోసం చేస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే అన్నదాత సుఖీభవ పథకం కింద పంట సహాయం చేస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. జిల్లాలో 14 వేల మంది రైతులకు సరైన పత్రాలు లేవని 22 కోట్ల నిధులు ఇవ్వకుండా పోయిందన్నారు. రాయలసీమ ప్రాజెక్టుల కు రానున్న బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పంటల బీమా ఇన్సూరెన్స్ కు సంబంధించి ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు విచ్చలవిడిగా ఇన్సూరెన్స్ చేస్తూ లాభాలు పొందుతున్నారన్నారు. పంటల బీమా ఇన్సూరెన్స్ కు సంబంధించి ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పత్తికి సంబంధించి పంటలు బీమాలో చేర్చి రైతులకు న్యాయం చేయాలన్నారు.ప్రకృతి వైఫల్యం, పాలకుల శాపంతో అనంత జిల్లా రైతులు ఆత్మహత్య చేసుకోవడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అన్నదాత పథకం కింద 20 రూపాయల పంట సహాయం కింద ఇస్తాను అని ప్రకటించి 2025 ఏప్రిల్ కు అమలు చేస్తామని చెప్పడం జరుగుతుందన్నారు. వర్షాభావంతో రైతాంగం ఎంతో నష్టపోయిందని ప్రస్తుతం ఏఅధికారులు కూడా రైతాంగాన్ని ఆదుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. జిల్లాలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి టమోటా రైతులను ఆదుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతాంగ సమస్యలు తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని హామీలు నెరవేర్చని పక్షంలో ఏపీ రైతు సంఘం సమస్యల కోసం పోరాడుతుందన్నారు.

ఆత్మకూరు మండలం ప్రకటించక పోవడం దారుణం

విశాలాంధ్ర-ఆత్మకూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఆత్మకూరు మండలం లేకపోవడం అన్యాయమని, రైతుల స్థితిగతులు ఇక్కడ పంటలు పండే విధానాన్ని మరో మారు పరిశీలించి ఆత్మకూరును కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతంగా రెండో స్థానంలో ఆత్మకూరు ఉంటుందని, గతేడాది ఖరీఫ్‌లో రైతులు తీవ్రంగా నష్టాలకు గురయ్యారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని కరువు మండలాల జాబితాను పునః పరిశీలించి మండలాన్ని ఆజాబితాలో చేర్చాలన్నారు. ఇక్కడ సకాలంలో వర్షాలు రావని విత్తన సమయం దాటిపోయాక లేదా పంటకోత సమయాలలో అతిగా వచ్చే వర్షాలు వర్షపాతం నమోదుకు మాత్రమే పనికొస్తుందని తద్వారా రైతుకు నష్టమే తప్ప రైతుకు ఉపయోగం లేకుండా పోతోందన్నారు. ఆత్మకూరును కరువు మండల జాబితాలో ప్రకటించి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ మండల పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండారు శివ, మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, రైతు సంఘం మండల నాయకులు ఈశ్వరయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అనంత జిల్లా కరువుగా ప్రకటించి...సహాయక చర్యలు చేపట్టాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ప్రస్తుత ఖరీఫ్‌లో జిల్లా అంతటా కరవు నెలకొందని రైతులకు పెట్టిన పెట్టుబడులు రాలేని పరిస్థితి ఏర్పడింటే కేవలం ఏడు మండలాలు మాత్రమే కరవు మండలాలుగా ప్రకటించడం అన్యాయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు డి.జగదీష్ పేర్కొన్నారు. బుధవారం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అధ్యక్షత జిల్లా కార్యవర్గ సమావేశం నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో జరిగిన సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు డి. జగదీష్ హాజరై మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి ఖరీఫ్ పంట నెలకొల్పితే సకాలంలో వర్షాలు పడక మొత్తం పంట కోల్పోవడం జరిగితే ప్రభుత్వం ఏడు మండలాలను ప్రకటించడానికి జగదీష్ తప్పు పట్టారు.అరకొర పంట ఒడుపు కొనేటప్పుడు వచ్చిన వర్షానికి రైతులు మరింత నష్టపోయారు. జిల్లా అంతటా కరవు ప్రకటించి కరవు సహాయక చర్యలు చేపట్టాలని జగదీష్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. జిల్లాలో ఏర్పడిన కరవు వాస్తవాన్ని అధికారులు గ్రహించ కుండా జిల్లాలోని ఏడు మండలాలనే ప్రకటించడం వాటిని సరిదిద్ది వరక మన పోరాటం వుండాలన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేటు వంటి పోరాటం చేయాలని ఆయన సిపిఐ శ్రేణులను కోరారు. అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, భీమా సకాలంలో అందించాలనే ప్రధాన డిమాండుగా ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యదర్శి సీ. జాఫర్ ,సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రజా సంక్షేమ పథకాల అమలు, ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచే విషయం పై, కార్మిక వర్గం వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, శాంతి భద్రతలు తదితర అంశాలపై కార్యవర్గ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్యా, శ్రీరాములు, టి. నారాయణస్వామి, పద్మావతి, వీరబద్రి స్వామి, నాగార్జున, సంతోష్ కుమార్, రాజేష్ గౌడ్, చిరంజీవి, పెద్దయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్ళయ స్వామిలు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్ వేయండి..ప్రమాదాలు అరికట్టండి

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర బాలిక, పాఠశాల నందు గూగూడు రోడ్డు, పెట్రోల్ బంక్ సమీపంలో, కూతలేరు బ్రిడ్జి వద్ద స్పీడ్ బ్రేకర్లు వేసి, ప్రమాదాలను అరికట్టాలని సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్బంగా సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ దాదాపు మూడు నెలల వ్యవధిలోనే గూగూడు రోడ్డు, పెట్రోల్ బంక్ సమీపంలో అనేకమంది క్షతగాత్రులు కాగా ఇందులో చాలామంది ప్రమాదం జరిగిన చోటే మృత్యువాత కూడా పడ్డారు.స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వాళ్ల ప్రమాదాలు ఎక్కువ గా జరుగుతున్నాయి. స్కూల్ కు వచ్చే సమయంలోనూ, విడిచిపెట్టే సమయంలోనూ విద్యార్థులు ఒకేసారి బయటకు రావటంతో విపరీతంగా వాహనాలు రద్దీతో నిలిచిపోవడంతో స్పీడ్ బ్రేకర్స్ లేక వాహనాలు వేగంగా వెళ్ళటంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని దీనితో విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని, స్పీడ్ బ్రేకర్స్ వేసి ప్రమాదాలను నివారించాలని కోరారు.

గుండెపోటుతో సీపీఐ నాయకుడు మృతి

కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ పార్టీ నాయకులు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో సీపీఐ నాయకులు వడ్డే బాలన్న గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం విషయం తెలుసుకున్న ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు వైసీపీ సీనియర్ నాయకులు బాలరమేష్‌బాబు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ మండల కార్యదర్శి మహమ్మద్ రఫీ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, బాలన్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల సహాయ కార్యదర్శి రాముడు, సీనియర్ నాయకులు శ్రీరాములు, ఓబిరెడ్డి, జూటూరు బషీర్, అబ్దుల్ రజాక్, నాయకులు మహబూబ్ రబ్బాని, నాయకులు రూపునేని రాజశేఖర్, నాయకులు శివన్న, రాఘవలు నివాళులర్పించారు.

పట్టణ సమస్యలపై విరుచుకుపడ్డ ఎన్ఎఫ్ఐడబ్ల్యు పార్వతి

విశాలాంధ్ర-రాయదుర్గం అర్బన్: పట్ట ణం లో నెలకొన్న సమస్యలపై ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ప్రధాన తాలూకా కార్యదర్శి పార్వతి విరుచుకుపడ్డారు. బుధవారం పట్టణంలోని మూడవ వార్డులో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని పరిశీలించారు. తదనంతరం అదే వార్డులో డ్రైనేజీల్లో ఎక్కడబడితే అక్కడ మురుగునీరు నిలిచిపోవడాన్ని పరిశీలించి తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్బంగా ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ మూడవ వార్డులో జి 1/8 అనే విద్యుత్ స్తంభము ఎప్పుడు కూలిపోతుందో అర్థం కాదని కానీ పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఎలాంటి ప్రమాదమైన జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ఆమె ప్రశ్నించారు. వీలైనంత త్వరగా విద్యుత్ స్తంభాన్ని మార్చాలని ఆమె విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అలాగే వార్డులో కాలువలు లేక ఇళ్ళ ముందు గుంతలు తీసి మురుగునీరుని ఎత్తి పారేస్తున్నారని, దీనివల్ల మురుగు నీరు ఎక్కడికి అక్కడే నిలిచిపోయి, కాల్ మీ ప్రజలు తీరు అనారోగ్యానికి ఫాలో అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య, వీధిలైట్ల సమస్య, ఎక్కడిక్కడ కుంటూ పడిందని, ఈ సమస్యలను మున్సిపల్, విద్యుత్ శాఖ, అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్, విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

విద్యుత్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: విద్యుత్ చార్జీల పెంపుదలను ఉపసంహరించు కోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూ పార్కులో బుధవారం సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి మూడు నెలల్లోనే విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల పెరిగిన ధరలతో సతమతమవుతున్న ప్రజలకు ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో రూ. 6,072 కోట్లు ప్రజలపై భారం వేస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ప్రజలపై విద్యుత్ బారాలు మోపకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐనాయకులు అబ్రహం, రత్నమయ్య ఏఐటీయూసీ నాయకులు ఉమా గౌడ్, రమణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చింతర్లపల్లి విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-శెట్టూరు: నియోజకవర్గ పరిధిలో నూతమడుగు బీసీ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శెట్టూరు మండలం చింతర్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి బోయ గణేష్ అండర్-14 స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతపురంలో ఈనెల 28 నిర్వహించిన జిల్లాస్థాయి ఆర్చిరీ పోటీలో అనంతపురం జిల్లా లో ప్రభుత్వ పాఠశాలలు చదువుతున్న విద్యార్థి బోయ గణేష్ ఎంపికయ్యాడు. నవంబర్ ఒకటో తారీఖున జరగబోయే రాష్ట్ర స్పోర్ట్స్ మీట్ పాల్గొంటాడు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు మాట్లాడుతూ కర్ణాటక మారుమూల గ్రామం నుంచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా మంచి విజయం సాధించాలని మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులు కోరారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, సిపిఐ జనరల్ సెక్రెటరీ మహదేవ్, గురు, ఎమ్మెస్ రాయుడు, బోయ నాగార్జున విద్యార్థికి అభినందనలు తెలిపారు.

వదంతులు నమ్మొద్దు-ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నార్పల: శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి హైదరాబాదులో యాక్సిడెంట్ అయ్యింది. అంటూ గత రెండు మూడు రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఒక ప్రకటనను విడుదల చేశారు. నేను మీ బండారు శ్రావణి శ్రీ ని. గత కొద్ది రోజులుగా నాకు తీవ్ర జ్వరం, ఫ్లూ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురైన కారణంగా వైద్యులు కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.అని ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు తాను ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నానని, అసత్య ప్రచారాలు, అనవసర వదంతులు నమ్మకండని చెప్పారు. వీలైనంత త్వరగా తన ఆరోగ్యాన్ని కుదుటపరుచుకొని అందరికీ అందుబాటులోకి వస్తానని తెలియజేస్తున్నానని, తన క్యాంపు కార్యాలయంలో ఎలాంటి కార్యక్రమాలకు గాని సేవలకు గాని ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. మీ ప్రేమ,ఆశీస్సులతో నేను త్వరగా కోలుకోని రెండు రోజుల్లో తిరిగి మీ ముందుకు వస్తానని తెలియజేస్తున్నాను అంటూ ప్రకటన విడుదల చేశారు.

రోడ్డుపై చెత్త సదారం తొలగింపు

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని సజ్జలదిన్నెలో బుధవారం తెలుగుదేశం నాయకుడు కేశవరెడ్డి ఆధ్వర్యంలో స్టోర్ డీలర్ బాలయ్య సమక్షంలో బుగ్గ-తాడిపత్రి 544 డి నేషనల్ హైవేపై మట్టి, చెత్త తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్టోర్ డీలర్ బాలయ్య మాట్లాడుతూ గ్రామంలో గ్రామ సభలో నిర్వహించి నప్పుడు ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి రోడ్డుపై ఉన్న చెత్తను తొలగించాలని ప్రజలు విన్నవించుకున్నారు. దీంతో తాము ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు తమ సొంత ఖర్చులతో కూలీల ఏర్పాటు చేసి సజ్జలదిన్నె బ్రిడ్జి వద్ద నుండి బెటాలియన్ వరకు ఉన్న డివైడర్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్తాచెదారం రోడ్డుపై ఉన్న మట్టి, చెత్తాచెదారంను తదితర వాటిని తొలగించి ప్రజలు విన్నవించుకున్న సమస్యను పరిష్కారం చేశామని చెప్పారు.

నాటిన ప్రతి మొక్క బతికేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర-రాప్తాడు : గ్రామాల్లోని అర్హులైన రైతుల పొలాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్లతోట పెంపకంలో నాటిన ప్రతిమొక్కను బతికించడానికి కృషి చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు. బుధవారం గాండ్లపర్తి సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఉద్యోగుల హాజరుపై ఆరా తీశారు. అనంతరం గాండ్లపర్తిలో ఉపాధి హామీ పనులతోపాటు పండ్ల తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీ, సర్పంచ్ నరేష్, పంచాయతీ కార్యదర్శి అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ అనంతనేని అశ్విని, నాయకుడు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలోని వేదవతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో బుధవారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కుష్టు వ్యాధి నిర్మూలన పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్ర మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పీహెచ్ఎన్ సుమతీ దేవి, ఎం పి హెచ్ ఎ సబితా రాణి, వేదవతి హైస్కూల్ కరెస్పండెంట్ నాగేంద్ర, ప్రధానోపాధ్యాయులు. శివ రాం ప్రసాద్ ఆశా రాజేశ్వరి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అంగన్ వాడి కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండలం పంపనూరులో నూతన అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రారంభించారు. బుధవారం నిర్వహించిన ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు రాప్తాడు ఎమ్మెల్యే తనయుడు ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచూ ఫెర్రర్, ఐసిడిఎస్ పిడి డా.బిఎన్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తనయులు, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్, తదితరులు అంగన్ వాడి కేంద్రంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఆర్డిటి సంస్థ 21 లక్షల రూపాయల నిధులతో పంపనూరు గ్రామంలో అంగన్ వాడి కేంద్రాన్ని నిర్మించారు.ఈ సందర్భంగా చిన్నారులు, గర్భవతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో నాగరాజు నాయుడు, డిఎల్డిఓ లలితాబాయి, సర్పంచ్ ఎర్రిస్వామి, సీడీపీవో ధనలక్ష్మి, సూపర్వైజర్లు లావణ్య, శ్రీవాణి, ఐసిడిఎస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం: స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు మరియు ఇతర కేసుల నమోదు, చేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పని సరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలి నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయడం, పెండింగులోని కేసులు తగ్గించడం, తదితర విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ అడిషనల్ యస్.పి.డి.వి. రమణమూర్తి, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాష, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలు నిర్వహించిన వ్యవసాయ అధికారులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండల షేక్షాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతులు సాగు చేసిన పంట ఉత్పత్తుల దిగుబడి అంచనాలు రూపొందించేందుకు బుధవారం వ్యవసాయ అధికారులు పంటకోత ప్రయోగాలు చేశారు. తలారి లాలప్ప వేరుశనగ పొలంలో 5ఐ5 విస్తీర్ణంలో 1 కేజీ 900 గ్రాములు దిగబడి వచ్చిందని కల్లూరు జయన్న మొక్కజొన్న పొలంలో 14 కేజీల 500 గ్రాములు దిగబడి వచ్చినట్లు ఉరవకొండ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి పద్మజ, మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. అనంతరం కోనాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించి పంటల సాగుపై రైతులకు సలహాలు సూచనలను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ అధికారి పదవి విరమణ

విశాలాంధ్ర-పామిడి: మండలం రామరాజు పల్లి గ్రామ రెవెన్యూ అధికారి జయచంద్రా రెడ్డి పదవీ విరమణ చెందారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఆయనకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ వీడ్కోలు సమావేశంలో తహసీల్దార్ శ్రీధర్‌మూర్తితో పాటు డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ నారా యణ రెడ్డి, రీసర్వే డీటీ విజయ్‌కుమార్, రామరాజుపల్లి సర్పంచు గోపాల్‌రెడ్డి, స్టోర్‌డీలర్ నాగిరెడ్డి, రామరాజు పల్లె రైతులు, మండలంలోని వీఆర్వోలు , వీఆర్ఏలు, సచివాలయ సర్వేయర్లు, ఇతర ప్రముఖులు, సన్నిహిత స్నేహితులు బంధువులు హాజరయ్యారు.

నాయకులే ఇసుకాసురులు..అడ్డుకోలేక పోతున్న అధికారులు

విశాలాంధ్ర-నార్పల: శింగనమల మండలంలో అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. ఉచిత ఇసుక రవాణా చేపడతామని చెబుతున్నా నాయకులు వినకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు మాటలు నాయకులు పక్కన పెట్టి బేఖా తరు చేస్తూ అక్రమ ఇసుక నమ్మి సొమ్ము చేసు కుంటున్నారు. శింగనమల మండలం జలాల పురం, జూలా కాలువ గ్రామాల్లో ఏర్లు,వాగులు, వంకలు, ఎటుపడితే అటు పగలంతా ఇసుక దంపులను ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో నిద్ర లేకుండా ట్రాక్టర్లు,టిప్పర్లతో ఇసుకను అక్రమా ర్కులు తరలిసస్తూ, డబ్బులను రాశుల కుప్పలు పోసుకుంటూ కలిసే కొచ్చిన వాళ్ళకు కండలు విసురుతూ అక్రమార్కులు జేబులు నింపుకుంటు న్నారని, ఇంత తతంగం జరుగుతున్నా, అధికారులు చూసి చూ డనట్లు వ్యవహరిస్తున్నారని, మొ దట్లో హడావుడి చేసిన అధికా రులు ఇప్పుడుమిన్నకుండి పోతున్నారని, ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. టిప్పర్లు,ట్రాక్టర్ల ద్వారా యథేచ్ఛగా హైవే రోడ్లపై అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ, మాదే రాజ్యం అంతా మా ఇష్టం మమ్మల్ని ఎవరూ ఏమీ చేసుకోలేరు, అంటూ కొంతమంది పలుకుబడి కలిగిన నాయకులు, రాత్రి వేళల్లో యథేచ్ఛగా అక్రమ ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, అక్రమ ఇసుక రవాణా దారులను అరికట్టే నాథుడే లేకుండా పోయాడని ప్రజలు వాపోతున్నారు, ఒక్కో టిప్పర్ ఇసుక దాదాపుగా రూ.9 వేల నుండి 12 వేల వరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని, నాయకుల అక్రమ సంపాదనే ధ్యేయంగా ఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మొదట్లో పోలీసులు హడావిడి చేసి టిప్పర్లను ట్రాక్టర్లను స్టేషన్ కి తరలించి జరిమానాలు విధించారని, అయితే ఇప్పుడు అక్రమ ఇసుక రవాణా తరలుతున్నను అటువైపు చూడకుండా మిన్న కుండిపోవడం వెనుక అంతర్యమేమిటోనని ప్రజలకు గుసగుసలాడుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుకాసురులపై తగిన కఠిన చర్యలు తీసుకొని అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్త సంపద కేంద్రాలు పరిశీలించిన ఈవోఆర్డీ

విశాలాంధ్ర-నార్పల: మండల పరిధిలోని పప్పూరు, బొందలవాడ చెత్త సంపద కేంద్రాలను బుధవారం ఈవోఆర్డీ శైలజారాణి పంచా యతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. సర్పంచు శిరీష సహకారంతో ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌కు ఫెన్సిం గ్, మరియు పెయింటింగులు వేయించి షెడ్ ని తిరిగి ఫంక్షనింగ్‌లోనికి తీసుకొని రావటం జరిగిందని ప్రస్తుతానికి 2 తొట్టెల్లో బెడ్డింగ్ వేసి వర్మి కంపోస్టు ఎరువు తయారు చేసేందుకు ఈ తొట్టెలలో వానపాములను వదలనున్నాము అని మిగిలిన చెత్త సంపద కేంద్రాలన్నింటిని ఒకటో తేదీ నుంచి వినియోగంలోకి తేవడానికి కృషి చేస్తున్నామని ఈ ఓ ఆర్ డి తెలిపారు. ఆమెతోపాటు కార్యదర్శులు శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ రూ.25 లక్షల పరిధి కొనసాగించాలి..

విశాలాంధ్ర-గుంతకల్లు: ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ పరిధిని వైసీపీ ప్రభుత్వం పెంచిన రూ.25 లక్షలు కొనసాగించాలని వైసీపీ ఐటీవింగ్ ఆధ్వర్యంలో గుంతకల్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వై.రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకోసం వైఎస్సార్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేదవారికి సామాన్యులకు ఆరోగ్య భరోసా నింపాడు దాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా 25 లక్షలకు పెంచి మరింత లబ్ధి చేకూర్చారు రోగాల సంఖ్యను కూడా ఎంతో పెంచి కొత్త 108 104 వాహనాలను కొనుగోలు చేసి నూతన ఆసుపత్రులను నిర్మించారు 17 మెడికల్ కాలేజీలు కట్టి వైద్య రంగానికి తిరుగులేని అభివృద్ధి చేశారు.పదివేలఐదువందల విలేజ్ క్లినిక్లు ఐదువందలయాభై అర్బన్ హెల్త్సెంటర్లు నిర్మించాడు కనుక ప్రస్తుత ప్రభుత్వం వాటన్నింటిని మరింత అభివృద్ధి చేయాలన్నారు.ఆరోగ్య శ్రీ ఐదు లక్షలకు కుదించడమ్ దారుణమ్ అని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి సుబ్బు ఆచారి జ్ఞానేశ్వర్ రెడ్డి దేవేంద్ర వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన

విశాలాంధ్ర-రాప్తాడు: రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీశీల్దార్ పి.విజయకుమారి, సీఐ టీవీ శ్రీహర్ష గ్రామ ప్రజలకు సూచించారు. మండలంలోని రామనేపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం పౌరుహక్కుల దినోత్సవాన్ని గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎవరైనా పౌరహక్కులకు భంగం కలిగిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్సిడీ పథకాల మంజూరుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. గ్రామ స్థాయిలో పౌర హక్కులపై గ్రామ సభలు నిర్వహించడం వల్ల పథకాల అమలులో సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు, వీఆర్ఓ గీతారాణి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి ఉత్సవాలు..

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: అనంతలక్ష్మీ ఇంటర్నేషనల్ పాఠశాలలో బుధవారం దీపావళి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ అనంతరాముడు మాట్లాడుతూ దీపాల ప్రజలను పీడిస్తున్న నరకాశురుడిని, సత్యభామ సంహరించడంతో ప్రజలు దీపావళి జరుపుకుంటున్నారని వివరించారు. అనంతరం వైస్ చైర్మన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీ రాముడు, రావణాసురుని సంహరించి అయోధ్యకు వచ్చినప్పుడు రోజు అమావాస్య కావడంతో ప్రజలు దీపాలు వెలిగించి రాముడికి స్వాగతం పలికి, దీపావళి చేసుకున్నారని వివరించారు. తదుపరి పిల్లలు శ్రీకృష్ణుడు, సత్యభామ వేషధారణలో నరకాసురుని సంహరించిన ఘట్టాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమంలో సి ఏ ఓ నరసింహారావు , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాచాలంటూ..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ఎన్జీఓలకు కేటాయించిన స్థలంలో అక్రమ కట్టడాలను తొలగించాలని గత 10 నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా కూడా ఫలితం దక్కనప్పటికీ ఇంతకాలానికి మరొక ముందడుగు పడింది. ప్రసాద్ సునీల్ వేణు జనార్దన్ సురేష్ శరత్ కుమార్ ప్రవీణ్ సిద్దు తదితరుల ఫిర్యాదు మేరకు ఆ స్థలంకు సంబంధించిన ఎన్జీఓలు మరియు బ్యాడ్మింటన్ క్రీడాకారుల వత్తిడితో పంచాయితీ కార్యాలయ సిబ్బంది అక్రమ కట్టడాలను రెండు రోజులలో తొలగించాలని లేని పక్షంలో పోలీస్ట్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి వారి ఆధ్వర్యంలోనే అక్రమ కట్టడాలను తొలగిస్తామని నోటీసులు ఇవ్వడం జరిగింది ఈ నోటీసును స్థానికి తహసీల్దారు సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఈఆర్డిఓ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కోడి సునీల్ కుమార్ ప్రసాద్, వేణు , జనార్ధన్, సురేష్ ,శరత్ కుమార్ ప్రవీణ్ సిద్దు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 31, అక్టోబరు 2024

జిల్లాను కరువు మండలాలుగా ప్రకటించాలి సీపీఐ జిల్లా కార్యదర్శి డిమాండ్

విశాలాంధ్ర-కదిరి: శ్రీసత్యసాయి జిల్లాలోని 32మండలాలు కరువు మండలాలుగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు.సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నిన్నటి దినం రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి జిల్లాలో 10 మండలాల్లో మాత్రమే కరువు పరిస్థితితులు నెలకొన్నట్లు ప్రకటించడం సరికాదన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 10లక్షల ఎకరాలలో వేరుశనగ పంటలు సాగు చెయ్యాల్సి ఉండగా సకాలంలో వర్షాలు పడక పోవడంతో 2లక్షలు ఎకరాలలో కూడా సాగు చెయ్యలేని పరిస్థితి ఉంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కేవలం(సత్యసాయి జిల్లాలో 10,అనంతపురం జిల్లాలో7 మండలాలను కరువు మండలాలుగా ప్రకటన చెయ్యడం సరైన విధానం కాదన్నారు. జిల్లాలో సాధారణ వర్ష పాతం కంటే తక్కువగా నమోదు అయిందన్నారు. ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలో మిగిలిన ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాలను తక్షణం కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతాంగా పక్షాన పోరాడానికి భారత కమ్యూనిస్ట్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి సీపీఐ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-ఓబుళ దేవర చెరువు: ఓడిసి మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తూ, ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని సిపిఐ నాయకులు ఆంజనేయులు, చలపతి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే పల్లె సింధూరకి ఓ వినతి పత్రం అందజేశారు. సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఆసుపత్రి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. వర్షాకాలంలో రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఎమ్మెల్యే దృష్టికి వివరించారు. సిపిఐ నాయకుల వినతి పై స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రి అభివృద్ధి, నూతన భవనాల నిర్మాణాలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రత్నాబాయి తదితరులు పాల్గొన్నారు.

దాతల సహాయం కోసం ఎదురుచూపు

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రాంనగర్ కు చెందిన రెడ్డమ్మ బేల్దారి వెంకటేష్ దంపతుల కూతురు మధు ఒకటవ తరగతి చదువుతున్న 6 సంవత్సరాలు ఈ పాపకి డెంగ్యూ జ్వరం వచ్చి తలలో నీరు దిగిందని డాక్టర్లు తెలియజేశారు. ఐతే ఇప్పుడు అనంతపురం స్టార్ కిడ్స్ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో ఆదివారం నుంచి చికిత్స పొందుతున్నది. దాదాపు ఇప్పటికే 90 వేల దాకా ఖర్చయింది అని,ఇంకా రెండు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు అని తల్లిదండ్రులు తెలిపారు.బేల్దారి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న వెంకటేష్ కుటుంబం ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు దయచేసి దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని పాప ఆరోగ్యానికి సహాయం చేయాలని కోరుచున్నారు. సెల్:9346783706 , పాపమేన మామ ఫోన్ పే :9949677023 అందరూ స్పందించి సహాయం చేస్తారని ఆశిస్తున్నారు.

ముసాయిదా ఓటర్ జాబిత విడుదల



విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లా కలెక్టర్, ఆర్డీవో ఆదేశాల మేరకు ధర్మవరం తాసిల్దార్ నటరాజ్ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ వివరాలను తెలుపుతూ ధర్మవరం రూరల్ లో మొత్తం 49 పోలింగ్ స్టేషన్లో కలవని, ఇందులో పురుషులు 17,246 కాగా మహిళలు 17,379, ఇతరులు 01 వెరసి 34,626 మంది కలరని తెలిపారు. అదేవిధంగా ధర్మవరం పట్టణంలో 108 పోలింగ్టేషనులకు గాను పురుషులు 52, 011 కాగా మహిళలు 53, 503, ఇతరులు 14 మంది వెరసి 1,05,528 మంది ఓటర్లు ని తెలిపారు.

చికిత్స అవసరాలకు అనిజకి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గానికి సంబంధించిన అనిజ బ్లడ్‌క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాదులోని బసవతారకం హాస్పిటల్‌కి ట్రీట్మెంట్ కోసం వెళ్లడానికి డబ్బులు లేక తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజి నీ సంప్రదించగా వెంటనే స్పందించిన తారక్ చేయూత ట్రస్ట్ సభ్యులు దాతల సహకారంతో హైదరాబాద్ వెళ్లడానికి క్యాన్సర్ పేషెంట్ అనిజ కూతురికి పదివేల రూపాయలు ఖర్చులకు అందించడం జరిగిందని తారక్సేత అధ్యక్షులు అంకె రామాంజి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంతోమంది నిరుపేదలు, వృద్ధులు, వికలాంగులు, చిన్నారులు, సహాయం చేయడంలో తారక్ చేయూత ట్రస్ట్ సభ్యులు అందరూ కలిసి చాలామందికి సహాయం అందించడం జరిగిందన్నారు. ఈనెల 29వ తేదీనశ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్ కు చెందిన మధుప్రియ అనే ఒక చిన్న పాపకు చాలాసీరియస్ గా ఉండి అనంతపురం హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న విషయం తెలుసుకొని వెంటనే వారికి పదివేల రూపాయలు సహాయం అందించడం జరిగిందన్నారు. ఇలా ఎంతో మందికి సహాయం అందిస్తున్న తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజికి,ట్రస్ట్ సభ్యులకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

చట్టం దృష్టిలో అందరూ సమానమే

విశాలాంధ్ర-కొత్తచెరువు: చట్టం దృష్టిలో ప్రజలందరూసమానమేనని తహసీల్దార్ నీల కంఠారెడ్డి, సిఐ ఇందిరా తెలిపారు. మండల పరిధిలోని అప్పల వాండపల్లి ఎస్టీ కాలనీలో మారెమ్మ గుడి వద్ద సివిల్ రైట్స్‌డేను బుధవారం నిర్వహించారు. ప్రతి నెల 30న ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కుల వివక్షత గాని దళితులు గిరిజనుల పైన దాడులు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు అన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కిరణ్, వీఆర్వో ఓబులేసు, సర్పంచ్ గీతాబాయి, మాజీ సర్పంచ్ కిష్టప్ప ,డివిఎంసి మెంబర్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

9న చేపల చెరువు వేలం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ చేపల చెరువు వేలంపాట నవంబర్ 9న శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 పసలి సంవత్సరం గాను బహిరంగ వేలం పాట స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్,మండల విస్తీర్ణ అధికారి నాగరాజు నాయక్ ల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు అలాగే ఈ వేలం పాటలో ఆసక్తిగల వ్యక్తులు డిపాజిట్ 10,000 రూపాయలు చెల్లించి పాల్గొనవచ్చని మరియు గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయలు ఉండకూడదని తెలిపారు.

సభ్యత్వ నమోదును వేగవంతంగా నిర్వహించండి

విశాలాంధ్ర-కొత్త చెరువు: సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప తెలిపారు. కొత్తచెరువులో నే ఎస్సీ కాలనీలో నిర్వహించిన సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రూ.100 లు చెల్లించి సభ్యత్వనమోదు తీసుకుంటే రూ.5 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ఈసభ్యత్వ నమోదును తీసుకోవాలన్నారు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల్లో పర్యటించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. టౌన్ కన్వీనర్ బలిపీ శ్రీనివాసులు,నాయకులు లక్ష్మీనారాయణ, డిపో భాస్కర్, శ్రీనివాస్ చౌదరి, పెద్దన్న, బోయ రాజు, పెద్దన్న, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల తనిఖీ

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను డి ఎం హెచ్ ఓ మంజు వాణి, డిఐఓ నాగేంద్ర నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వైద్యశాలలోని పలు రికార్డ్స్, రిపోర్ట్స్ ఫైళ్లను తనిఖీ చేశారు. ఆసుపత్రి స్థితిగతులను సిబ్బందిని అడిగి తెలుసుకుని విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి తగు సలహాలను సూచనలను సూచించారు. చలి, మంచు వలన మండలంలోనీ అనేక గ్రామాలలో ప్రజలు విష జ్వరాలు, జలుబు, దగ్గు వలన అనారోగ్యాల బారిన పడుతున్నారని, ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మోనా, డాక్టర్ అపర్ణ, సి హెచ్ ఓ ఫక్రుద్దీన్, సూపర్వైజర్ ఇర్ఫాన్, నాగమ్మ, సూర్య కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ షాబుద్దీన్ తెలిపారు. బుధవారం మండల పరిధి లోని బుచ్చయ్యగారిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన కలిగి, బాల్యవివాహాలు నిర్మూలించాలని, రెండుగా గ్లాసుల పద్ధతి విడినాడి నేటి సమాజంలో జరుగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మస్తాన్, డిప్యూటీ తాహసిల్దార్ నరసింహులు, వీఆర్వో రేవతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లావిద్యాధికారికి వ్యాయామోపాధ్యాయుల అభినందనలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: శ్రీ సత్యసాయి జిల్లా జిల్లావిద్యాధికారిగా కిష్టప్ప ఇటీవల బాధ్యతలు చేపట్టారు. జిల్లావిద్యాధికారి కార్యాలయంలో జిల్లా పీఈటీల సంఘం నాయకులు కలసి ఆయనకు అభినందనలు తెలిపి సన్మానించారు. జిల్లాలోని పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు అలాగే పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పీఈటీల సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రామకృష్ణ, వేణుగోపాల్, దివాకర్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు నాన్యమైన వైద్యసేవలు-ఎమ్మెల్యే పల్లె

విశాలాంధ్ర-ఓబుళ దేవర చెరువు : గ్రామీణ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పల్లె రఘునాథ రెడ్డిలు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ కోసం రూ. 50 లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ఉన్నతశయంతో గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది రోగుల పట్ల సేవాదృత్తంతో పని చేయాలన్నారు. ఆహారపు అలవాట్లతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు ఆహార వలవాట్లు, ఆరోగ్య జాగ్రత్తల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మంజుల వాణి, డిఐఓ నాగేంద్ర నాయక్ , డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె

నల్లమాడ: మండల కేంద్రానికి చెందిన టీడీపీ కార్యకర్త వెంకట రమణ కుమారుడు విష్ణు వర్ధన్ మంగళవారం పట్నం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బుధవారం స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాళలు వేసి నివాళలర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కదిరిలో ఇంటర్ చదువుతున్న కుమారుడు ఎంతో ఆశగా పండుగ వేళ ఇంటికి రావాలని బయలుదేరి కాన రానీ లోకాలకు వెళ్లిపోయారని మృతుడు విష్ణు తల్లి కృష్ణమ్మ బోరున విలపించింది. చేతికి అందివచ్చిన కుమారుడు మృతి చెందడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివశంకర్, బుట్టి నాగభూషణం, పాపారాయుడు, అబ్బాస్ ఖాన్ ,సలాం ఖాన్, రవి, శివారెడ్డి ,కేశవరెడ్డి, టిడిపి జనసేన బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దుకాణదారులు తప్పక నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: బాణాసంచా విక్రయించే దుకాణదారులు తప్పక నియమ నిబంధనలు పాటించాలని ఏమాత్రం అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్, పట్టణ సీఐ సునీత హెచ్చరించారు. బుధవారం బాణాసంచా దుకాణాలను పరిశీలించి యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాణాసంచా నిల్వచేసే కేంద్రాల నిర్వాహకులు, తయారీ చేసేవారు, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు ప్రజల నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటినీ తప్పనిసరిగా పాటించాలన్నారు. దుకాణాలను జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా అధికారులు సూచించిన ప్రదేశంలోనే బాణాసంచా విక్రయాలు జరగాలన్నారు. ప్రతి దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలిండర్లు ఇసుక నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మైనర్లను బాణసంచా నిల్వచేసే కేంద్రాల వద్ద మరియు తయారీ లేదా విక్రయ పనుల్లో వారిని వినియోగించకూడదని సూచించారు. అదేవిధంగా చిన్న పిల్లలతో టపాసులు కాల్పించే సమయంలో తల్లిదండ్రులు తప్పకుండా అందుబాటులో ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై లింగన్న ,పట్టణ ఎస్సై శ్రీరాములు, ఏఎస్ఐ రహంతుల్లా, సానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య, మోహన్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టపాసుల దుకాణాలు పరిశీలించిన సీఐ

విశాలాంధ్ర-గోరంట్ల: స్థానిక ఏస్ ఏపిఎస్ జూనియర్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలు బుధవారం సీఐ బోయ శేఖర్ సిబ్బందితో అక్కడికి వెళ్లి దుకాణాలను పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రతి దుకాణదారుడు తప్పకుండా ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. అలాగే ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంతంగా టపాసులు దుకాణాలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏస్ ఐ బాబు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్య సర్వే శిక్షణ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయం లోను మండల పరిషత్ కార్యాలయ సమా వేశ భవనం నందు బుధవారం నైపుణ్య గణన పై సచి వాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమము నగర పంచాయతీ కార్యాలయంలో నైపుణ్య గణన గుణాంకాలపై నగర పంచాయతీ కమిషనర్, శ్రీనివాసులు, గ్రామీణ సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీవో నరేష్‌కృష్ణ అధ్యక్షతన, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, గణన సర్వే పై, అవగాహన పెంచుకొని, ప్రతి ఒక్కరూ ఈ సర్వే ద్వారా, యువతకు ఉద్యోగ అవకాశలు కల్పించేలా, ముదుకెళ్లాలని తెలిపారు. వీటితో యువతకు కొత్త అవకాశాలు కల్పించవచ్చని పేర్కొన్నారు. నైపుణ్య యాప్. క్లస్టర్ మ్యాపింగ్ పై సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి లో చదరంగం క్రీడాకారులు

విశాలాంధ్ర-లేపాక్షి : జవహర్ నవోదయ విద్యాలయంలో రెండు రోజులుగా నిర్వహించిన అండర్-14 చదరంగం చాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి పోటీలు బుధవారం నాటితో ముగిసాయి. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాలకు సంబంధించి 130 విద్యార్థులతో పాటు కోచ్లు పాల్గొన్నారు.ఈపోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మొరార్జియాదవ్ పేర్కొన్నారు. బాలుర గ్రూపు విభాగంలో నెల్లూరు జిల్లా మొదటి స్థానం. రెండవ స్థానం కృష్ణాజిల్లా. మూడవ స్థానంలో పశ్చిమగోదావరి జిల్లా విజయం సాధించాయి. బాలికల గ్రూపు విభాగంలో విశాఖపట్నం మొదటి స్థానం, అనంతపురం రెండవ స్థానం. పశ్చిమగోదావరి మూడవ స్థానంలో నిలిచాయని పేర్కొన్నారు. రెండవ విభాగం వ్యక్తిగతమన్నారు. బాలికల విభాగంలో త్రిపురాంబిక(చిత్తూరు)మొదటి స్థానం, రెండవ స్థానంలో తేజఅనుషా(గుంటూరు), మూడవ స్థానంలో బబ్లిబాల(విశాఖపట్నం), నాలుగవ స్థానంలో శ్రావశ్రీ (విశాఖపత్నం), ఐదవ స్థానం లాస్యశ్రీ(కడప) స్థానంలో నిలిచారని తెలిపారు. బాలురవిభాగంలో జిల్లా మొదటి స్థానంలో కొల్లాభవన్(కృష్ణ). రెండవ స్థానంలో హరి సూర్యనారాయణ (గుంటూరు)). మూడవ స్థానంలో మితిలేష్ (నెల్లూరు), నాల్గవ స్థానంలో నితీష్(అనంతపురం), ఐదవ స్థానంలో సాత్విక్(తూర్పుగోదావరి)లు నిలిచారు. ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు, వ్యాయామ జిల్లా అధ్యక్షులు శివకుమార్, ఆర్గనైజర్ సురేష్, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రామక్రిష్ణ, గౌరవ అధ్యక్షులు రామక్రిష్ణ, నేషనల్ ఆర్బిటర్ ఉదయకుమార్, పరిశీలకులు ఉమేష్ కృష్ణ, డిప్యూటీ అర్బిటర్ ఆదిరత్నకుమార్, కోఆర్బిటర్ శివకృష్ణ, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలంలో శాంతి ఆనంద పాఠశాలలో యోగాలో అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన వారికిసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 27న కర్ణాటకలోని శివమొగ్గ లో సెవెంత్ నేషనల్ లెవెల్ యోగాసనా ఛాంపియన్షిప్ 2024,శాంతి ఆనంద పాఠశాలలో యోగా టీచర్ గా పని చేస్తున్న బొగ్గు ప్రభావతి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఎంపికైన సందర్భంగా ఆమెను శాంతి ఆనంద పాఠశాల డైరెక్టర్ అయినటువంటి హేల్గా శాంతి మరియు మండల టిడిపిక్లస్టర్ ఇన్చార్జి తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. తుమ్మల మనోహర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం మన ముదిగుబ్బ మండలానికి, మరియు దేశానికి చాలా గర్వకారణమని తెలియజేశారు. శాంతి ఆనంద పాఠశాల తరపున నేషనల్ లెవెల్ లో బొగ్గు ప్రభావతి ఏజ్ ఆఫ్ 41- 50 లో మొదటి స్థానంలో సాధించారు. అలాగే 11 -13 వయసులో డి మేఘన,7వతరగతి, నాలుగో స్థానం, పి.తేజస్విని ఐదవ స్థానం సాధించారు. బొగ్గు ప్రభావతి డిసెంబర్ రెండో వారంలో థాయిలాండ్ దేశంలో ఇంటర్నేషనల్ యోగ కాంపిటీషన్లో పాల్గొంటారు. నేషనల్ లెవెల్ కి వెళ్లడానికి దాతలు ఎవరైనా ఉంటే సహకరించాలని బొగ్గు ప్రభావతి కోరారు. ఇందులో ముఖ్య అతిథులుగా శాంతి ఆనంద ప్రాజెక్ట్ డైరెక్టర్ హెల్గా శాంతి, తుమ్మల మనోహర్, సొసైటీ ప్రెసిడెంట్ తుమ్మల చంద్రమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొగ్గు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి..

విశాలాంధ్ర-రొళ్ల: ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలపై ప్రజలు విద్యార్థులు గ్రామాల్లో అవగాహన పెంచుకోవాలని సీఐ రాజ్ కుమార్,ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.బుధవారం మండల పరిధిలోని కొడగారిగుట్ట ఎస్సీ కాలనీలో నూతన చట్టాలపై ప్రజలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ దళిత గ్రామాల్లో ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనరాదని ముఖ్యంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.ఎవరైనా కుల వివక్షతో దూషిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు.ప్రజలు గ్యాంబ్లింగ్ నాటుసారా తదితర వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా వాటికీ దూరంగా ఉండాలన్నారు.గ్రామాల్లో ప్రజలు గొడవలకు అల్లర్లకు తావు లేకుండా స్నేహభావంతో మెలగాలని తెలిపారు.ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ గురించి పూర్తిగా అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు.ప్రజలు వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తగా వాహనాలను నడపాలని ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలన్నారు ముఖ్యంగా హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలన్నారు.వీటన్నిటిపై ప్రజలు అవగాహన పెంచుకోని గ్రామాల్లో సామరస్యంగా పని జీవించాలని వారికి వివరించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ దిలీప్.ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో ఖాదర్బాషా భార్య షేక్ నూర్జహాన్ (38) అనారోగ్యంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. ఈ సందర్భంగా టూటౌన్ సీఐ రెడ్డప్ప మాట్లాడుతూ స్థానికులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాల పై విచారణ చేయడం జరిగిందన్నారు. భర్త ఖాదర్ బాషా మూడు సంవత్సరాల కిందట మృతి చెందాడని తెలిపారు. మృతురాలు షేక్ నూర్జహాన్ రేషన్ పని కూలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు.కొన్ని నెలలుగా మృతురాలు నూర్జహాన్ కు అనారోగ్యం రావడంతో, ఇంట్లోని ఓ గదిలో ఉరివేసుకొని మృతి చెందిందని తెలిపారు. మృతురాలకు 18 ఏళ్ల సేక్షావలి, 9 సంవత్సరాల శశావలి కలరని తెలిపారు. వీరు కూడా ఇంట్లో లేని సమయంలో ఈసంఘటన జరిగిందని వారు తెలిపారు. తదుపరి మృతురాలు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, సవ పరిక్ష అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా స్వాగత మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక సాయి నగర్‌లోని శ్రీనివాస డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డిగ్రీ నందు విద్యను అభ్యసిస్తున్న ప్రథమ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు ద్వితీయ తృతీయ సంవత్సరపు విద్యార్థులు స్వాగత మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ సంతోషంగా ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని, చదువుతోపాటు అన్ని విషయాల్లో ముందంజలో ఉండే విధంగా అందరూ కృషి చేయాలని తెలిపారు. తదుపరి చదువు పట్ల ఉండాల్సిన వివిధ పద్ధతులను తగిన సూచనలను ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పుష్ప వాహనరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీకళాశాలకు చెందిన బి.శ్రీనివాసులు అనే బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ కే.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 19, 20వ తేదీల్లో ఎస్కే యూనివర్సిటీ నిర్వహించిన సెలెక్షన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థి తమిళనాడు ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈనెల 31 నుండి ప్రారంభమయ్యే సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు వారు తెలిపారు. కళాశాలలో విద్యతో పాటు అన్ని రకాల క్రీడలకు ప్రత్యేక శిక్షణ ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థి శ్రీనివాసులు కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఫిజికల్ డైరెక్టర్ ఆనందు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురం జిల్లాలో ఈనెల 28న ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ధర్మవరంలోని జీవన్‌జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి అండర్ 17 టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాల ద్వారా 9వ తరగతి చదువుతున్న సి.వైష్ణవి, 8వ తరగతి చదువుతున్న ఎస్.ఐశ్వర్యలు టేబుల్ టెన్నిస్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. మా పాఠశాలలో చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ప్రతినిత్యం అభ్యాసాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంపికైన ఈ విద్యార్థినీలు నవంబర్ మూడవ తేదీ నుంచి 5వ తేదీ వరకునంద్యాల డిఎస్ఏ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయిపోటీల్లో పాల్గొంటారని తెలిపారు. తదుపరి హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర బృందం,తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

త్రిలింగ క్షేత్రం..గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సులు

శాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం ఆర్టీసీ డిపో ద్వారా త్రిలింగ చైత్రదర్శనము గిరి ప్రదక్షణకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ త్రిలింగ క్షేత్ర దర్శనం నిమిత్తం ప్రతి సోమ వారాలలో అనంతపురం డిపో నుండి త్రిలింగచేతర దర్శనమునకు బస్సులు ఉంటాయని ఉదయం ఐదు గంటలకు బయలుదేరి బుగ్గ రామలింగేశ్వర స్వామి యాగంటి మహానంది పుణ్యక్షేత్రాలను దర్శించుకుని తిరిగి అదే రోజు రాత్రి ధర్మవరం చేరుకుంటుందని తెలిపారు. పెద్దలకు చార్జీలు 640 రూపాయలు, 12 సంవత్సరాల లోపు పిల్లలకు 335 రూపాయలు ఉంటుందని తెలిపారు. నవంబర్ నెలలో 4వ,11వ,18వ, 25వ తేదీలలో ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అరుణాచలం వెళ్లే భక్తులకు కూడా గిరి ప్రదర్శన చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు ధర్మారం నుండి బయలుదేరి మరుసటి రోజు రాత్రి అరుణాచలం కు చేరుతుందని తెలిపారు. పెద్దలకు సూపర్ లగ్జరీ1400 రూపాయలు, ఎక్స్ప్రెస్ 1100 రూపాయలు చార్జీలు ఉంటుందని తెలిపారు. ముందుగానే రిజర్వేషన్ చేసుకునే అవకాశం కలదు అని తెలిపారు. ఈ గిరి ప్రదక్షణ ప్రతి ఆదివారం అనగా నవంబర్ నెల 3 వ,10వ, 17వ, 24వ తేదీలలో అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని భక్తాదులు ఉపయోగించుకొని ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి సహకరించాలని వారు తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 31, అక్టోబర్ 2024

పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ఉరవకొండ: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉరవకొండ పోలీస్ స్టేషన్లో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ, డీఐజీ ఆదేశాలతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు ఉరవకొండ పట్టణ సీఐ సురేష్ బాబు, రూరల్ సీఐ చిన్న గౌస్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ సిబ్బంది, పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు,పట్టణ యువకులు,ఆటో వర్కర్స్ వివిధ ప్రజా సంఘాలకు చెందిన నాయకులు భారీగా పాల్గొని రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐలు సురేష్ బాబు, చిన్న గౌస్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా రక్తాన్ని అందించేవారు రియల్ హీరోగా వర్ణించారు. ఆపద సమయంలో ప్రాణదానంగా ఈ రక్తదానం ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ సభ్యులు, సప్తగిరి హోటల్ నిర్వాహకులు మల్లికార్జున, మాజీ ఎంపీపీ సి.నాగేశ్వరరావు, ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళి, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు అరుణ్ రషీద్ వైద్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలతో సమావేశం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆశ కార్యకర్తలతో ఆర్బీఎస్కే ప్రోగ్రామ్లో భాగంగా సమావేశం నిర్వహించారు. మండలంలో ప్రతి గవర్నమెంట్ స్కూల్ లో పిల్లలకు ఆరోగ్య పరీక్షల కొరకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో వెక్టార్ కంట్రోల్ ప్రోగ్రామ్ నందు ప్రతి గ్రామంలోని దిబ్బలను మురికి కాలువలను శుభ్రపరచు కొనవలని పంచాయతీ సెక్రెటరీ ద్వారా తెలియజేశారు. డ్రై డే ఫ్రైడే ప్రోగ్రామ్లో ప్రతి ఇంటికి నీటితొట్లను శుభ్రం చేసుకుని, ఆడపెట్టుకొని ఒక గంట తర్వాత నీళుపట్టుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించమని తెలిపారు. అనంతరం మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ను సందర్శించి ల్యాబ్ టెక్నీషియన్కు తగు సూచనలు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీరామ, పరమేశు సిహెచ్ఓ జుబేదా, పిహెచ్ఎన్ వెంకటలక్ష్మి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వ శాఖలలో వివిధ హోదాలలో పని చేసి పదవి విరమణ చేసిన ఉద్యోగులను విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు బుధవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనము నందు ఘనంగా సన్మానించారు. తాసిల్దార్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, షాహిన్, ఉపాధ్యాయులు క్రిష్టప్ప, ఎక్సైజ్ ఎస్సై సాకే డేవిడ్, సాంఘిక సంక్షేమ శాఖలో పని చేసిన సుంకన్న ఈ మధ్యకాలంలోనే పదవి విరమణ చేశారు. వారు చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. విశ్రాంతి జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు క్రిష్టప్ప, నాయకులు వెంకటస్వామి, తమన్నా, పోతప్ప, ఎర్రి స్వామి, వీరితో పాటు పెద్ద సంఖ్యలో విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

అఖిల భారత పశుగణన పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ముదిగుబ్బ: నేడు ముదిగుబ్బ మండల కేంద్రం లోని ప్రభుత్వ పశువుల వైద్యశాల నందు 21వ అఖిలభారత పశుగణన పోస్టర్లను ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఉన్న పశువులు, కోళ్ల పెంపకం దారులకు కావలసినటువంటి, వివిధ రకాలైనటు వంటి స్కీములను తయారు చేయడానికి మరియు అవసరమైన టీకాలను ఉత్పత్తి చేయడానికి,పశుకాపర్ల దగ్గర ఉన్నటువంటి పశువుల సంఖ్య కచ్చితంగా తెలియాల్సి ఉంటుందని, దాని వలన ప్రభుత్వంపై కార్యక్రమాలను సులువుగా చేయుటకు వీలు పడుతుందని ఎంపీపీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ పశు వైద్యాధికారి డాక్టర్ రామేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ప్రసాద్, వివిధ సచివాలయాల పశుసంవర్ధక సహాయకులు, పలువురు బీజేపీ మండల నాయకులు సూర్య నారాయణ, చిన్న రాములు, చంద్ర, రవి పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు ఎన్నో అడ్డంకులు సృష్టించారు : మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: అన్న కాంటీన్లు మూసేసి పేదల పొట్ట కొట్టిన నరరూప రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర బీసీ చేనేత శాఖామంత్రి సవితమ్మ అన్నారు. పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ ప్రారంభించి 500 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర బీసీ చేనేత శాఖామంత్రి సవితమ్మ అన్నా క్యాంటీన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నా క్యాంటీన్ నందు భోజనం వడ్డించారు అనంతరం మీడియాతో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం టీడీపీని నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించారని, ఆయన ఆశయంతోగ త తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలిని తీర్చాలని అన్నా క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. నాయకుడు చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న పేదలకు అన్నం పెట్టాలని ఉద్దేశంతో రూ.5 అన్న క్యాంటీన్ ద్వారా కడుపు నింపాలన ఉద్దేశంతో క్యాంటీన్లు ప్రారంభించామని, వాటికి నేటితో 500 రోజులు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి అన్నారు.వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాంటీన్లు అన్నిటిని ధ్వంసం చేసి పేదల పొట్ట కొట్టిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని మంత్రి జగన్పై ధ్వజమెత్తారు. నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ఆశయాలు నిరూపించుకోవాలి అని ఒక సంకల్పంతో ఎన్నికలకు ముందు పేద ప్రజల కోసం తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని వాగ్దానం చేసి ప్రభుత్వం ఏర్పాటైన రెండు నెలలకే అన్న క్యాంటీన్లను 100 ప్రారంభించి పేదల ఆకలి తీర్చారని ఇంకా కొన్ని అన్న క్యాంటీన్లు తెరవబోతున్నామన్నారు.

రూ.21 లక్షల ఖర్చుతో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించిన ఆర్డీటీ

విశాలాంధ్ర-ఆత్మకూరు: ప్రభుత్వాలతో సమానంగా ఆర్డీటీ సంస్థ సేవలందిస్తోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఆర్డీటీ మోంచో ఫెర్రర్ గార్లతో పాటు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాధారణ అంగన్వాడీ తరహాలో కాకుండా ఆర్డీటీ సంస్థ కొన్ని ప్రాంతాలను ఎంచుకొని.. ఒక మోడల్ గా అంగన్వాడీ నిర్మాణాలను చేపట్టింది. అత్యాధునిక భవనం.. కాంపౌండ్ వాల్ నిర్మాణం, చుట్టూ మొక్కల పెంపకం, గోడలపై తల్లీబిడ్డలు తీసుకోవాల్సిన జాగ్రతలు, ఆహారపు అలవాట్లకు సంబంధించిన చిత్రాలు, వర్షపు నీటిని సంరక్షించడంపై గోడలపై చిత్రాలు వేశారు. అంగన్వాడీ కేంద్రం ప్రారంభం అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు. వారు చేస్తున్న వాటి గురించి ఈ రోజు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని,విద్య, వైద్యం, తాగునీరు, ఇళ్లు, వ్యవసాయానికి ప్రోత్సాహకాలు వంటివి ఎన్నో చేస్తున్నారన్నారు. వారు ఈ ప్రాంతాన్ని తమ సొంత ప్రాంతంగాను, ఇక్కడి ప్రజల్ని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. అందుకే చాలా మంది గుండెల్లో ఆర్డీటీ సంస్థ ఒక దైవంగా మారిందన్నారు. ప్రస్తుతం ఈ అంగన్వాడీ భవనాలు దేశంలో ఎక్కడా లేని విధంగా నిర్మిస్తున్నారన్నారు. ఇక్కడ ఇంకా ఏవైనా కార్యక్రమాలు చేపట్టేందుకు మా వంతుగా సాయం అందిస్తామని శ్రీరామ్ అన్నారు. మరోవైపు ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు, పిల్లల పాత్ర చాలా కీలకమైందని, అందుకే వారికి అన్ని విధాలుగా ఉపయోగ పడే విధంగా ఈ అంగన్వాడీ భవనాలు నిర్మించినట్లు చెప్పారు. ఇప్పటికే జిల్లాలో 21 మోడల్ అంగన్వాడీ కేంద్రాలు నిర్మించామని, ఇంకా అవసరమైతే ఇందులో ఏవైనా మెరుగైన మార్పులు తీసుకొస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు.

కోటి లింగాలు, ఇషా టెంపుల్కు ఆర్టీసీ బస్సు యాత్ర

విశాలాంధ్ర - హిందూపురం : కార్తీక మాసంలో (నవంబర్) ప్రతి ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు హిందూపురం ఆర్టీసీ డిపో నుండి ఆర్టీసీ బస్సు అరుణాచలానికి బయలుదేరి సోమవారం తెల్లవారి వెళుతుందని, అక్కడ గిరి ప్రదక్షణ చేసిన తర్వాత అదే రోజు బయలుదేరి మంగళవారం ఉదయం హిందూపురం కి చేరుకుంటుందని, ఈ క్షేత్రం దర్శించుకొనుటకును ఫోను రాను లగ్జరీ బస్సు కు 1320 రూపాయలు అవుతుందని, ఎక్స్ప్రెస్ బస్సు కు 1000 రూపాయలు అవుతుందన్నారు. అలాగే కార్తీక మాసంలో ప్రతి సోమవారం ఉదయం ఐదు గంటలకు బయలుదేరి బుగ్గ రామలింగేశ్వర స్వామి, యాగంటి, మహానంది, ఇషా టెంపుల్ పుణ్యక్షేత్రాలు దర్శించుకుని, అదే రోజు సాయంత్రం హిందూపురానికు చేరుకుంటుందని, ఒకరికి ఎక్స్ప్రెస్ బస్సు నందు, రానుపోను 620 రూపాయలు అవుతుందని, పై పుణ్యక్షేత్రం దర్శించుకొనుటగాను ఆన్లైన్లో కానీ, మీ సమీప బస్సు స్టేషన్ నందు గాని ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకోవాలని హిందూపురం ఆర్టీసీ డిపో మేనేజర్ పి. శ్రీకాంత్, అసిస్టెంట్ మేనేజర్ హంపన్న బుధువారం విశాలాంధ్ర పత్రిక విలేఖరికి తెలియజేశారు.

ప్రతి మొక్క బతికేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లోని అర్హులైన రైతుల పొలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోట పెంపకంలో నాటిన ప్రతి మొక్కను బతికించడానికి కృషి చేయాలని ఎంపీడీఓ విజయ లక్ష్మి సూచించారు. బుధవారం గాండ్లపర్తి సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఉద్యోగుల హాజరుపై ఆరా తీశారు. అనంతరం గాండ్లపర్తి పంచాయితీలో ఉపాధి హామీ పనులతోపాటు పండ్ల తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీ, సర్పంచ్ నరేష్, పంచాయతీ కార్యదర్శి అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ అనంతనేని అశ్విని, నాయకుడు నరసింహులు పాల్గొన్నారు.

క్రీడాకారులను సన్మానించిన హరిత నేస్తం నాయకులు

విశాలాంధ్ర-కదిరి: అండర్-15 క్రికెట్ లో అత్యదిక వికెట్లు తీసిన తేజస్విని హరిత నేస్తం వ్యవస్థాపకులు రాయసం హరిప్రసాద్ ఘనంగా సన్మానించారు. అటవీశాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న నరసింహమూర్తి కుమార్తె తేజస్విని నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరిగిన అండర్ 15 జోన్ క్రికెట్ మ్యాచ్లో అత్యధిక వికెట్లు సాధించి, ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందన్నారు. అటవీ క్షేత్రాధికారి గుర్రప్ప చేతుల మీదుగా క్రీడాకారిణితో పాటు కోచ్ నజీర్ ను ఘనంగా సన్మానించారు.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుర్రప్ప మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని, మానసిక ఒత్తిడిని ఎదుర్కొనడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. హరిత నేస్తం వ్యవస్థాపకుడు రాయసం హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రంగంలో ప్రతిభ కలిగి ఉంటారని, దానిని తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రామచంద్ర నాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రామచంద్రారెడ్డి, దామోదర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

కార్తీక మాసోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీ చిన్మయ నగర్లో వెలసిన శ్రీ గౌరీ ప్రసనేశ్వర స్వామి ఆలయంలో వచ్చేనెల 2 నుంచి నుంచి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు జరగనున్న కార్తీకమాస ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ అధ్యక్షుడు రాజుల తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు రేనాటి కొండారెడ్డి కోరారు. ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి బుధవారం రాప్తాడు సిఐ టీవీ శ్రీహర్షకు కార్తీక మాస ఉత్సవాల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ ఏడాది కార్తీక మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తీర్మానించామన్నారు. సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని కార్తీక పౌర్ణమి రోజున సాయంత్రం నాలుగు నుండి అభిషేకం, కోటి దీపోత్సవం, మహాజ్యోతి, జ్వాలాతోరణంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో చిన్మయా మిషన్ జిల్లా అధ్యక్షుడు స్వామి ఆత్మవిదానంద, సభ్యులు కేతిరెడ్డి వరంధామ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలి

విశాలాంధ్ర-అనంతపురం: షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను నిష్పక్షపాతంగా పూర్తి స్థాయిలో అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. మెప్మా శాఖ పరిధిలో బ్యాంకు లింకేజీకి సంబంధించి ఎస్సీ, ఎస్టీలకు మరింత లబ్ధి చేకూర్చాలని, పీఎం స్వానిధి కింద మరింత దృష్టి సారించి రుణాల మంజూరులో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, వ్యవసాయశాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీం భాష, ఫిషరీస్ డిడి శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 5,36,289 గ్యాస్ కనెక్షన్లకి దీపం-2 పథకం లబ్ది

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో దీపం-2 పథకం ద్వారా 5,36,289 గ్యాస్ కనెక్షన్లకు లబ్ధి చేకూరనుంది అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పొందే విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాల సహకరించాలని గ్యాస్ పంపిణీ దారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకం కింద అర్హులైన పేద కుటుంబాల వారికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందచేయుటకు ఈనెల 31వ తేదీ నుండి శ్రీకారం చుట్టనుందన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలో చురుకుగావున్న ఎల్పిజి కనెక్షన్, ఆధార్ నంబరు, బియ్యపు కార్డు, ఆధార్ నెంబర్తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబరు కలిగి ఉన్నవారు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులని, ఈ పథకము దీపావళి పండుగ పురస్కరించుకొని ఈనెల 31వ తేదీ నుండి ప్రారంభమవుతుందన్నారు.ఈ పథకం కింద ప్రయోజనం పొందగోరు లబ్ధిదారులు వారి గ్యాస్ ఏజెన్సీ నందు గ్యాస్ కోసం బుకింగ్ చేసుకుని గ్యాస్ ధరను గ్యాస్ ఏజెన్సీ వారికి పూర్తిగా మొదట చెల్లించవలసి ఉంటుందని, ఆ తరువాత అర్హులైన లబ్ధిదారులకు వారు గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించిన పైకం మొత్తము తిరిగి 2 రోజులలో వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా డిబిటి పద్ధతిలో జమ చేయబడుతుందన్నారు. మొదటి ఉచిత సిలిండర్ను బుకింగ్ చేసిన 24 నుండి 48 గంటల్లో లబ్ధిదారులకు సరఫరా చేయవలసి ఉంటుందన్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్దకు లబ్ధిదారులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అక్కడ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ బుకింగ్ కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంయమనం పాటించాలని, 5 నెలల సమయం ఉంటుందని వివరించాలన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మూడు సిలిండర్లు ఉచితంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏప్రిల్ నుండి జూలై వరకు, ఆగస్టు నుండి నవంబర్ వరకు, డిసెంబర్ నుండి మార్చి వరకు సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. సూచనలు, సమస్యలు గానీ ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేసి తెలపవచ్చన్నారు. పేద ప్రజలకు ఆర్థికంగా మేలు చేకూర్చే ఉద్దేశంతో చేపట్టిన ఈ పథకమును లబ్ధిదారులు గృహ అవసరాలకు వినియోగించుకుని ఎలాంటి అవకతవకలకు గాని బ్లాక్ మార్కెట్లో అమ్ముటకు గాని పాల్పడరాదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి వంశీకృష్ణారెడ్డి, ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రాజీవ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కీటక జనిత నివారణ మందులు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: కీటక జనిత నివారణకు సంబంధించిన అబెట్ మరియు పైరీత్యం క్రిమిసంహారక మందులను బుధవారం ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, మలేరియా సబ్ డివిజన్ అధికారి కోదండరామిరెడ్డి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గునియా, బోదకాలు మెదడు బాబు మొదలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టుటకు కీటక జనిత దోమల నివారణకు మందులు పని చేస్తాయన్నారు. అబేట్ మందును 10 లీటర్ల నీటికి ఐదు మిల్లీలీటర్ల మందు కలిపి మురికి కుంటలు మురికి కాలువలు నీరు నిల్వ వర్షపు నీరు ప్రాంతాలయందు పిచికారి చేయించాలన్నారు. పైరీత్యం మందును ఇంటిలోని దోమల నిర్మూలనకు ఒక లీటర్ కిరోసిన్ ఆయిల్కు 20 మిల్లీలీటర్ల మందును కలిపి హ్యాండ్ పంపుతో పిచికారి చేయాలన్నారు. ఏవో శంకర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

టపాసులతో తస్మాత్ జాగ్రత్త..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని అన్ని గ్రామాలలో దీపావళి టపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ పండుగ జరుపుకోవాలని ఎస్సై గురుప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. రూరల్ సీఐ వెంకటరమణ ఆదేశాల మేరకు బుధవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ దీపావళి పర్వదినమున టపాసులు కాల్చే సమయంలో జరిగే ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. దీపావళి టపాసులు కాల్చే సమయంలో చిన్నచిన్న తప్పిదాలు జీవితాన్ని చీకటిగా మార్చే ప్రమాదం ఉందన్నారు. టపాసులు వల్ల వచ్చే విషవాయువు వల్ల ఊపిరితిత్తులు, ఆస్తమా సమస్యలు వస్తాయన్నారు. టపాసులు నుంచి వచ్చే శబ్దం 100- 120 డిసిబుల్స్ వరకు ఉంటుందని, చెవి 50 డిసిబుల్స్ శబ్దాన్ని వినగలుగుతుందని, టపాసుల శబ్దంకు శాశ్వత వినికిడి సమస్య వచ్చే ప్రమాదం ఉందన్నారు. చెవులకు రక్షణగా ఇయర్ ప్లగ్స్ ఉపయోగించు కోవాలన్నారు. హాస్పిటల్స్ ప్రాంతాలలో టపాసులు కాల్చరాదన్నారు. టపాసులు కాల్చే సమయంలో కాళ్లకు చెప్పులు ధరించి, సమీపంలో బకెట్లలో నీటిని ఉంచుకోవాలన్నారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు ప్రమాదాలు జరగకుండా పక్కనే ఉండాలన్నారు. నేరుగా అగ్గిపుల్లలు వాడకుండా కొవ్వొత్తులు, అగరబత్తులు, సహాయంతో కాల్చాలన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం ఏర్పాటు కేంద్రం

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ గ్రామంలో బస్టాండ్ వద్ద శ్రీ వీరనాగమ్మ కట్ట దగ్గరన బుధవారం కనేకల్ లోని 3 సచివాలయం పరిధిలో గల 104 ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం శ్రీ వీర నాగమ్మ కట్ట వద్ద జరిగినది. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు, షుగర్, బీపీ ఇతరాత్రా జబ్బులకు రక్త పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరిగినది, ఎర్రగుంట పిహెచ్సి డాక్టర్ విజయ్ కుమార్ నాయక్, సూపర్వైజర్ రత్న కుమారి, ఏఎన్ఎం భారతి, ఎంఎల్హెచ్పి సౌమ్య, ఎంపిహెచ్ఏ శివ, మరియు ఆశలు పాల్గొన్నారు. డాక్టర్ విజయ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం ప్రతి సచివాలయం పరిధిలో నెలకు రెండు సార్లు జరుగుతుందని, ఈ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిస టొన్రాల పరిశుభ్రత పాటించి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, సూచించారు, లెప్రసి,టీబి మొదలగు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలి

విశాలాంధ్ర-నల్లమాడ: కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక 30 పడకల ఆస్పత్రిలో జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. ఎమ్మెల్యే ముందుగా ప్రభుత్వ ఆస్పత్రిలో గదులను, వైద్య సేవల గూర్చి రోగులను అడిగి తెలుసుకున్నారు. మందులు పరికరాలు గదుల శుభ్రతను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు ఉన్నప్పటికీ రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు పొందుతున్న విషయాన్ని ఎమ్మెల్యే వైద్యులు దృష్టికి తీసుకువచ్చారని, ప్రజలకు మంచి వైద్యం అందిస్తున్నామని నమ్మకాన్ని వైద్యులు ఇవ్వాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పేదలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్యులు నిత్యం అందుబాటులో వుండి వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యులకు సూచించారు. ప్రభుత్వం ఆరోగ్య శ్రీ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందిస్తోందని గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత సిబ్బందిపై ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఉచిత సేవలు పొందాలని ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, తహశీల్దార్ రంగనాయకులు, మండల కన్వీనర్ మైలే శివశంకర్, మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సదస్సులో గేట్స్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-అనంతపురం: పట్టణం జేఎన్టీయూ యూనివర్సిటీ లో పిక్సెల్ 2024, డైనమెక్స్ 2024 అనే రెండు జాతీయస్థాయి సాంకేతిక సదస్సులు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా సుమారు 30 కళాశాలల నుండి వేలాది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల నుండి సిఎస్ఈ చదువుతున్న వెంకట సాయి రేవంత్, తిలక్ మని మరియు వెంకట సాయి కిరణ్ మొదటి బహుమతి సాధించారు. అదే విభాగంలో చదువుతున్న మొహమ్మద్ అబ్రారుల్ హక్, అల్లావలి మూడవ బహుమతి సాధించారు. మెకానికల్ విభాగంలో చదువుతున్న యుగంధర్ మరియు అశోకులు రెండవ బహుమతి సాధించారు,గేట్స్ కరస్పాండెంట్ పద్మావతమ్మ ఈ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ప్రయత్నాలు వారి నిబద్ధతను ప్రతిబింబిస్తాయని, ఈ విజయానికి దోహదపడ్డాయి అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, సాధారణ పరిపాలన అధికారి ఇంతియాజ్ భాష

రొళ్ళను కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-రొళ్ల: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించింది. ఈ జాబితాలో రొళ్ల మండలం లేకపోవడం చాలా బాధాకరమని వైసీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో మారుమూల ప్రాంతం కర్ణాటక సరిహద్దుల్లోని రొళ్ళ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వైసీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలో గతేడాదిలో వర్షపాతం అతి తక్కువగా నమోదయిందని,భూగర్భ జలాలు అడుగంటాయని, మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో పంటలు ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రొళ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

చట్టపరంగా ఉన్న హక్కుల గురించి అవగాహన

విశాలాంధ్ర-కణేకల్లు: గ్రామంలో బుధవారం ఆడిటి భవనమందు తహశీల్దార్ ప్రణికుమార్ ఆధ్వర్యంలో సంజయ్ నగర్ లో సమావేశం నందు ఎస్సీ. ఎస్టీలకు చట్టపరంగా ఉన్న హక్కుల గురించి అవగాహన తెలుపుతూ ప్రతీ నెల చివరి పని రోజున సివిల్ రైట్ దినముగా నిర్వహించబడును. అందులో భాగంగా బుధవారం కనేకల్ గ్రామం నందు సంజయ్ నగర్ నందు ఆర్డీటి భవనంలో తహసీల్దార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఎసై, నాగ మధు, ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా మెంబర్ శివకుమార్, రీసర్వే, డిటి విజయ్ కుమార్, ఆర్ఐ చంద్రశేఖర్, వీఆర్వోలు, పవన్ కుమార్, రుద్రప్ప, అంజలి మరియు సంజయ్ నగర్ వాసులు పాల్గొన్నారు. వర్షాలు వస్తే రస్తా నందు తిరుగుటకు ఇబ్బంది గా ఉన్నదని తెలియజేయగా సదరు సమస్యను పరిష్కరించుటకు శాఖా పరంగా తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రణికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్మెంట్స్ వారు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట పూజలు

విశాలాంధ్ర-ఓబుళ దేవర చెరువు: మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట పూజలు బుధవారం ఘనంగా జరిగాయి. భక్తిశ్రద్ధలతో వాల్మీకి సంఘం నాయకులు మహిళలు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం దేశ సంప్రదాయానికి ఆదర్శమన్నారు. వాల్మీకి మహర్షి మహోన్నత వ్యక్తి, గొప్ప జ్ఞాని అంటూ వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు మనోహర్ మద్దిలేటి, వీఆర్ఏ కొండప్ప, నాగేశ్వరయ్య, మీ సేవా సుధాకర్, గంగాద్రి, క్రిష్ట, అంజనప్ప, నరసయ్య, డాక్టర్ కృష్ణమూర్తి, ఎస్. ఆదినారాయణ మిట్టపల్లి వెంకటస్వామి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

లాడ్జి ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణ కేంద్రంలో దర్గా రోడ్డు నందు టీడీపీ నాయకులు బోయ రాధా కృష్ణ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర లాడ్జిను బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ పెనుకొండ పట్టణం రోజు రోజుకి ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇక్కడ పర్యాటక కేంద్రం, బాబయ్య స్వామి దర్గాకు విచ్చేసేవారు వారికి నివాసం ఉండటానికి మంచి లాడ్జిలు ఉండడం శుభపరిణామమన్నారు. మంత్రితో పాటు భర్త వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అశ్వత్ నారాయణ, టీఎన్ ఆదినారాయణ, బోయ రాము, త్రివేంద్ర, శ్రీనివాసులు, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకి సేవా సంఘం సభ్యులచే శోభాయాత్ర

విశాలాంధ్ర-అమరాపురం: నేడు గురువారం నుండి శనివారం వరకు వాల్మీకి ఉత్సవాలు జరుపబడును కావున తాలూక మరియు మండల పరిధిలో ఉన్నటువంటి కుల బంధువులు మరియు ప్రజలు అందరు విరవ సముద్రం గ్రామంలో జరుగు శ్రీ వాల్మీకి మహర్షి జయంతికి తరలిరావాలని,వాల్మీకి సేవా సంఘం కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ వాల్మీకి మహర్షి 15వ వార్షికోత్సవ సందర్భంగా గురువారం వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం మహర్షి విగ్రహనికి అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వలస పంచాయితి విరపసముద్రం, ఎంపీటీసీ మెంబర్ శ్వేత నాగేష్ గార్లచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరగింది.కావున ఎంపిటిసి శ్వేతా నాగేష్ ఓ ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి మంత్రులు సవితమ్మ, సత్య కుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, కర్ణాటక రాష్ట్రం చలికెర ఎమ్మెల్యే రఘుమూర్తి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.

చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్సై

విశాలాంధ్ర-గుడిబండ : మండలం పరిధిలో ఫలారం గ్రామంలో ఎస్సీ ఎస్టీ తదితర చట్టాలపై ఎస్సై మునిప్రతాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దళితులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బిడ్డలను ఉన్నత చదువులు చదివిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అలాగే ఎస్సీ ఎస్టీ తదితర చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో దళితులంతా జీవించాలని అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలకు వెళ్లే వ్యక్తుల సమాచారం అందించాలని సమాచారం అందించిన వ్యక్తుల పేర్లను బహిర్గతం చేయలేమన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ మల్లికార్జున,ఆదిశేకర్, మరియు దళిత కాలనీవాసులు పాల్గొన్నారు.